

# ఇది కథ కాదు!

— ఎమ్. ఎస్. బాబూరావు

ఇది కధ కాదు. నిజం, నా మాట నమ్మండి. ఏ ఒట్టు వెయ్యమన్నా వేస్తాను. అంతకూ నమ్మకం లేకపోతే నమ్మటం మానెయ్యండి. ఇవన్నీ ఒఠ్ఠి అబద్ధాలని ప్రచారం చేసుకోండి. నాకొచ్చే నష్టం ఏమి లేదు. కవి అంటే అబద్ధాలు అందంగా చెప్పేవాడనే విపరీతార్థం మీకుంటే ఉండవచ్చు దానికి నేను బాధ్యుడ్ని కాను. కాలేను. కాని నేను అక్షరాల నిజం చెప్తున్నాను. ఒట్టువేసి మళ్ళీ చెప్తున్నాను

మంచి కధకోసం ప్లాట్ వెతుకుతున్న సమయంలో అమాంతంగా ఒక అమావాస్య రోజు వచ్చింది. దానితోబాటు దాని తాలూకా అర్ధరాత్రి కూడా వచ్చింది. అమావస్య అర్ధరాత్రి చీకటేమో. చాలా భయంకరంగా ఉంటుందన్నమాట. డిటెక్టివ్ కధలోలా గుడ్లగూబలూ, నక్కలూ, కీచురాళ్ళు, మున్నగునవన్నీ అతిఘోరంగా గుండెలవిసిపోయేలా. భయంభయంగా భయాన్ని పుట్టిస్తూ భయంకరంగా అరుస్తున్నాయి, దెయ్యాలు క్రికెట్ ఆడుకుంటూ నిర్భయంగా సెంచరీలు చేసుకొంటూ సంచరిస్తున్నాయి దెయ్యాల్నీ, దెయ్యాల్లా తిరుగుతున్న కొందర్నీ చూసి కాబోలు గ్రామసింహాలు దారుణమైన గానాలాపన ప్రారంభించాయి. కొంత సేపు సద్దుమణిగింది, ఆ భయంకర విశీ

ంలో అప్పుడే రాజ్యం చేయడానికివచ్చిన నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ కొన్ని కేకలు వెలువడ్డాయి. ఏ నక్సలైట్లో విరగపడ్డారనుకొన్న నా అంచనాలన్నీ తలక్రిందులు చేస్తూ దొంగలు పడి నగ, నట్రా దోచుకుపోయారని, పట్టుకోబోతే దొరకలేదనీ, మిగతా విశేషాలగు ప్రక్క పేజీ, ఇ మీన్! తెల్లారేవరకూ వెచిచూడమనీ ప్రక్కింటి అబ్బాయి చెప్పాడు.

అదే విధంగా చాలా రాత్రులు మామూలుగానే వచ్చాయి, మామూలుగానే తెల్లారాయి, కాని ఊళ్ళో ఏదో మూల దొంగతనం జరగటం అనేది, మన రాజకీయ నాయకులు పార్టీ రంగు ఫిరాయించి ఇంకో పార్టీలోకిచేరిపోవటం ఎంత సహజమో అంత సహజమై పోయింది.

ఇలా వుండగా ఊర్లోకి ఒక సాధువుగారు వచ్చారు. ఆయన గురించి ఊళ్లో అంతా చాలా గొప్పగా చెప్పుకొంటున్నారు. విశేషమేమంటే, ఆ సాధువుగారు దొంగల్ని చాలా ఈజీగా పట్టేసుకొంటున్నారట. కట్నాలు, కానుకలు, బాగానే అందుకొంటున్నట్టూ అవన్నీ కాళీమాతకు సమర్పిస్తున్నానని ఆయన అంటున్నట్టు కొన్ని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియవచ్చింది, ఈయన కొంపతీసి సి. ఐ. డి. ఆఫీసరుగాని కారు కదా? అనే అనుమానం నన్నుపీడించికపోలేదు, ఈ కాళీ భక్తుడ్ని వొక్కసారి చూసిరావాలనే ఉత్కంఠ వొక్కసారే నాలో పుట్టుకొచ్చింది, లేచి ఆయన సందర్శనార్థం బయలుదేరాను.

గడిచిన రాత్రి కూడా మామూలుగానే దొంగలుపడ్డారట మున్సబుగారింట్లో. మున్సబు గారి పెరట్లో జనం గుమిగూడి ఉన్నారు. సాధూగారు కాషాయ రంగు అంగీ తొడుక్కొన్నారు. పెద్ద జుట్టు విశ్వామిత్రుడిలా పైకి కట్టుకొన్నారు పెద్ద పెద్ద మీసాలు, గెడ్డాలు కూడా ఆయన ముఖాన్ని అంటిపెట్టుకొని ఉన్నాయి నుదుట విభూతి రేఖలు స్ఫుటంగా కనిపిస్తున్నాయి. చేతిలో గొడుగు, కాళ్ళకు పాంకోళ్ళతో ఠీవిగా ఉన్నారు సార్థకనాములు సాధూగారు. అంతకుముందే మున్సబు గారి గదిలో పూజ ముగించుకొని బైటకు వచ్చారు. వొక భక్తుడు విభూతి పళ్ళెం పట్టుకొని ఆయన ప్రక్కనే నడుస్తున్నాడు, సాధూగారు పళ్ళెంలోనుండి కాస్త విభూతి గుప్పిట్లోకి తీసుకొన్నారు నోటికి దగ్గరగా పెట్టుకొని ఏదో మంత్రం చదివారు. తరువాత అది ఒక వ్యక్తిచేతిలో వేశారు. అలాగే ప్రతిసారీ మంత్రించి అక్కడున్న వొక్కొక్కరి చేతిలోనూ వేశారు. ఆ తరువాత మున్సబు గారి క్రొత్త పాలేరు చేతిలో వేశారు, కొద్దిసేట్లో అతని చేతిలోని విభూతి భగ్గునమండింది.

"దొంగ దొరికాడురోయ్" అనే రణగొణధ్వనులు ఆవరణ అంతా ఆక్రమించాయి. మున్సబుగారు క్రొత్త పాలేరును సమీపించారు. "తిన్న ఇంటికే వాసాలు లెక్కపెడతావట్రా? నగలన్నీ ఏం

చేశావ్?" అన్నాడు గర్జిస్తూ.

"నేను తియ్యలేదు. నాకేం తెలీదు." అన్నాడు మొండికేస్తూ.

అంతే! దెంపలు ఫెళ్ళుమన్నాయి, అక్కడున్నవారి చేతులు, కాళ్ళు, నోళ్ళు అన్నీ పాలేరు మీద విలయతాండవం చేశాయి. ఆ పాలేరుకు యమదూతలతో పాటు చచ్చిపోయిన గన్నవరం కోటేశు కూడా తక్కిన జ్ఞాపకానికి వచ్చి ఉంటాడు. "కొట్టకండి బాబోయ్! చెప్తాను" అని పొలికేక పెట్టాడు పాలేరు.

నాకు సాధూగారిమీద మాంచి గురి కుదిరింది. చేతులెత్తి ఆయనగారి మహాత్మ్యానికి మొక్కాలనిపించింది. "దొంగ వెధవలు ఎంత మొండికేస్తారు. నాలుగు తగల్నిస్తే వాళ్ళే నిజం కక్కుతారు పోలీసోళ్ళు వాళ్ళను పట్టివే బాదరు," అనుకొంటూ ఇంటిమొఖం పట్టాను.

సాధూగారి మాహాత్మ్యాన్నీ, దొంగల మొండితనాన్నీ థీమ్‌గా తీసుకొని అందంగా వొక కథ అల్లిపారేద్దామనుకుంటున్న మంచి మూడ్‌లో సినీవిలన్‌లా మా మిత్రరత్నం, రాజు అమాంతం ఊడిపడాడు రెలుమీదనుండి. కాదు కాదు మా వాడినుండే పొగబండి ఊడిపడ్డది. అంటే నోట్లో సిగరెట్ క్రిందపడేసాడన్నమాట. ఆ కథ విషయమే మావాడి ముందర చెప్పుకొన్నా.

"ఏడిశారు దొంగవెధవ!" అన్నారు.

దొంగను గురించి అలా అంటున్నాడనుకొన్నాను. కాని వాడు సాధూగార్నే అలా అంటున్నాడని గ్రహించి చాలా

## సమయస్ఫూర్తి!

ఇద్దరు స్నేహితులు ఒక హోటల్‌లో ఏకాంతంగా వున్నచోట కూర్చుని ఫలహారం తీసుకుంటున్నారు. వీరిలో ఒకడు అతి పిసినారి! ఇంతలో ఇద్దరు దుండగులు గబగబా వారివద్దకు వచ్చి "మీ చేతికున్న గడియారాలు. జేబుల్లోవున్న డబ్బు వెంటనే బయటపెట్టండి!" అని బెదిరించారు. ఆ దుండగులలో ఒకడు వారి పంట్లాం జేబులో సోదా చేయడం ప్రారంభించాడు.

ఒక స్నేహితుడు రెండోవాడి దగ్గరగా జరిగి "ఇదుగో ఇది తీసుకో" అన్నాడు.

"ఏమిటిది?" రెండోవాడు ప్రశ్నించాడు.

"ఏం లేదు _ నీకు నేను 'బాకీవున్న ఇరవై రూపాయలు'" అని బదులు చెప్పాడు.

ఆశ్చర్యపోయాను. వాడెప్పుడు నాస్తికుడయ్యాడా ? అని.

"వురేయ్‌పాపంరా! కళ్ళుపోతాయ్!" అన్నాడు.

"ఎడిశావ్!" అన్నాడు నన్ను.

వాణ్ణి నమిలిమింగేద్దామన్నంత కోపం వచ్చింది. కాని నిగ్రహించుకొన్నాను.

"వురేయ్ పిచ్చి కవీ! మంత్రాలకు చింతకాయలు రాలతాయట్రా?" అన్నాడు రాజు.

"పూర్వం రాలేవటగా: ఇప్పుడు కూడా సర్కార్‌లాంటివాళ్లు రాలుస్తున్నారుగా" అన్నాను.

"అవన్నీ యుక్తితోనూ, మెస్మరిజంతోనూ మనల్ని భ్రమింపచేసే ట్రిక్కులు మాత్రమే" అన్నాడు పొగపీలుస్తూ.

సాధూగారికి కాళీ పూజ ఉందిరా!" అన్నాను మళ్ళీ.

"నువ్వు సవాలక్ష చెప్పు. నేను నమ్మను, అన్నాడు.

"ఇందులో ఏదో ట్రిక్కు ఉండి ఉంటుంది. అన్నాడు గంభీరంగా పోజు పెడుతూ.

నా సమాధానానికి ఎదురు చూడకుండానే "ఈ సాధూ వట్టి మోసగాడు అనిపిస్తుంది నాకు," అన్నాడు.

"నిజమేకాబోలు" అనుకొంటూ "నిజమేనంటావా?" అన్నాను

"అవును" అన్నాడు రాజు.

"అయితే నిజం ఏమిటంటావ్ ?" అన్నాను.

అదే కనిపెటాలి."

"ఎలా ?"

"కనపడని నిజాన్ని పరిశోధన ద్వారా వెదకి పట్టుకోవాలి." ఇందాకటి కంటే అతి గంభీరంగా అన్నాడు.

"డిటెక్టివ్‌ల లాగానా?"

"అవును :"

"అయితే మరి పిస్టల్సు, మేకప్ సామాను, అసిస్టెంటు....." నేను చదివిన డిటెక్టివ్ సాహిత్యం తాలూకు జ్ఞాపకాలను నెమరువేసుకొంటూ అన్నాను.

"అవన్నీ అక్కరలేదురా బాబ్జీ, ను నీకు సహాయం. నువ్వు నాకు సహాయం. ఈ విషయంలో కొంత డిటెక్ట్ చెయ్యక తప్పదు." అన్నాడు రాజు.

మున్సబు గారి క్రొత్తపాలేరుతో మా డిటెక్షన్ ప్రారంభించాం. అతడు దొంగతనం చేసి నిజం వప్పుకొని జెయిల్లో కూర్చోవటంతో అతని దగ్గర నుండి మాకు క్లూలు ఏమీ దొరకలేదు.

కాని మా రెండో ప్రయత్నంలో రాయుడు అనే వ్యక్తి దగ్గర వొక బ్రహ్మాండమైన క్లూ దొరికింది

వొకరి ఇంట్లో వందరూపాయల సొమ్ము పోయింది. సాధూగారి విభూతి మహాత్యంతో రాయుడు అనే ఆసామి నిందితుడైనాడు. అతడు నిజంగా దొంగతనం చెయ్యలేదని భోరుభోరున ఏడ్చాడు మా దగ్గర "మరి నేరం ఎందుకు వొప్పుకొన్నావ్" అడిగాం. "వాళ్ళు పెట్టే బాధలు సహించలేక," అన్నాడు నిస్సహాయంగా.

ఇక్కడ పాఠకులకొక విషయాన్ని

గుర్తుచేయటం మంచిది. సదరు డబ్బు పోగొట్టుకొన్న వ్యక్తి గారి సుపుత్రుడు వొక విహార యాత్రికుడు. వారి ఇంట్లో చేతికందింది కాజేసి దూరతీరాల్లో చెక్కర్లు కొట్టి జేబులు ఖాళీ అయ్యేక మళ్ళీ తిరిగి రావటం అలవాటు. ఆ అలవాటు తాలూకు పొరపాటే సదరు డబ్బు పోవటానికి కారణం. అసలు రహస్యం బైటకు పొక్కకుండా వారు చాలా జాగ్రత్తలు తీసికొన్నారట. "పాపం రాయుడు" అనుకొన్నాం. సాధూగారి నిజాయితీ పాఠకులకు కొంచెం అర్థమయింది అనుకుంటా!

"నెక్స్టు అయిటం మనం సాధూగార్ని షాడో చెయ్యాలి" అన్నాడు రాజు.

ఆ తరువాత మళ్ళీ దొంగలు పడటం (మరి దొంగలకు వేరే డ్యూటీ ఏముంది కనుక) సాధూగారిచేత విభూతి వెయ్యించటం అనే తతంగం జరుగబోతుంది. సాధూగారికి పూజ కోసరం ప్రత్యేకమైన గది ఒకటి ఆ నగలు పోయిన వారింట్లో కేటాయించారు. ఆ గదిలో చెక్కతో చేయబడిన ఒక పెద్ద భోషాణం ఉండటం మా అదృష్టమనే చెప్పాలి. ఎవరి కంటా పడకుండా ఆ భోషాణం వెనకనక్కి దాక్కున్నాం.

సాధూగారు గదిలో ప్రవేశించారు. ఆ ఇంటి యజమాని కూడా ఆయనతోబాటు ప్రవేశించారు.

"మీ కెవరిమీదన్నా అనుమానం ఉందా" సాధూగారు తీవిగా ప్రశ్నించారు.


## మూత్రమును తరచుగా విసర్జిస్తున్నారా ?

(SAL SAL BOOL)

"యూరిటోన్ బిళ్ళలు" ప్రాచీనకాలంనుండి ప్రఖ్యాతిచెందిన యూనాని వైద్యవిధానములో అపూర్వమైన వనమూలికలు, ఓషధులతోను, కషాయములపాను, శాస్త్రీయంగా తయారైన బిళ్ళలు—ఈ వ్యాధిని నిర్మూలించ గలవు.

"యూరిటోన్" పొదుపైనది. నిరపాయమైనది. సులభంగా తీసుకోవచ్చును. ప్రత్యేక ఆహార నియమాలులేవు. సామాన్య ఆరోగ్యము కలవారుకూడా ఈమందు లోశక్తినిచ్చే గుణము గలదు గాన, వాడవచ్చును. వివరముల క్యాటలాగుకు వ్రాయండి. ఉచితంగా పంపెదము.

ధర; 40 బిళ్ళలుగల సీసా రు. 10/- మాత్రమే. ప్యాకింగ్ అండ్ పోస్టేజి రు. 2/-లు అదనం. ఒకే తఫా 2 లేక అంతకు ఎక్కువ సీసాలకు ఆర్డరు పంపువారికి పోస్టేజి ఉచితం.

**BARRYS (HERBAL) LABORATORIES (J.M)**
**G. P. O. Box No. 107 CALCUTTA.**

"అదిగో ఆ మందారచెట్టు ప్రక్కన నిలబడ్డాడే అతని మీద అనుమానం" అన్నారు కిటికీలోంచి చూపిస్తూ యజమానిగారు.

అతగాడ్ని మనం ప్రస్తుతం 'ఎక్స్' అనుకొందాం.

"నాకూ అలానే ఉంది. సరే! పూజ ముగించివస్తా" అంటూ గొంవగా ఆయన్ని బైటకు తోలేశారు సాధూగారు. ఇప్పుడు రహస్య ప్రార్థన చేస్తారన్న మాట. సాధూగారు కిటికీ తలుపులూ, ద్వారం తలుపులు జాగ్రత్తగా మూసివేశారు.

ఆ తరువాత అక్కడ అమర్చిన కాళికాదేవి పటానికి ఒక సెల్యూట్ కొట్టి చుట్టూ ఒక్కసారి చూశారు. ఎవరూ లేరని నిర్ధారణ చేసుకొని....

పాఠకులకు మనవి. సాధూగారిచేతిలో ఒక గొడుగు ఉందని ఇదివరలో మనవి చేయటం పాఠకులకు గుర్తుండిఉంటుంది ఆ గొడుగులోనే బ్రహ్మాండమైన సస్పెన్సు దాగి ఉంది. ఆ సస్పెన్సును బద్దలు చేసేస్తున్నాం. సావధానంగా వినండి.

ఎవరూతనను చూడటంలేదని నిర్ధారణ చేసుకొని సాధూగారు గొడుగు విప్పారు. దానికిలోపల చిన్ననల్లని గుడ్డసంచి ఒకటి కుట్టబడిఉంది దాంలోచిన్న సీసా, సీసాలో భాస్వరం. ఆ సీసాలోంచి చిన్నభాస్వరముక్క తీసికొని, దాన్ని నోట్లో వేసుకొని భద్రపరిచారు

గొడుగులో సీసాను యథావిధగా అమర్చారు. "హరిపిడుగా" అని గట్టిగా అరవబోయాను రాజు నానోరు నొక్కేశాడు. ఇక సాధూగారు మౌనవ్రతం పాటిస్తారు మరినోట్లో భాస్వరం ఉండిగా! తలుపు తీసికొని నెమ్మదిగా బైటకు నడిచారు, వెంటనే మేముకూడా బయటపడ్డాం.

నేను "ఎక్స్ దగ్గరకు చేరుకొన్నాను, రాజు సాధూగారి భక్తుడైపోయి విభూతి పళ్ళెంతో ప్రత్యక్షమయ్యాడు సాధుగారు విభూతి వెయ్యటం ప్రారంభించారు. అందరి గుండెలు లటుక్కులటుక్కుమంటున్నట్లున్నాయ్ "నీ చేతిలో విభూతి వెయ్యగానే క్రిందపడేయ్" అన్నాను "ఎక్స్"తో నెమ్మదిగా వింతగా చూశాడు "ఎక్స్". "తంతాను జాగ్రత ఇది నీమేలు కోసరమే!" అనే అర్థం వచ్చే లాగున గుడ్లురిమి సైగచేశాను. మౌనంగా తలూపాడు సాధూగారు నా చేతిలో కూడా విభూతివేశారు, సాధూగార్ని అతి జాగ్రత్తగా పరిశీలిస్తున్నాయి రెండు జతలకళ్ళు

సాధూగారు చేతితో విభూతి తీసికొన్నారు నోటిదగ్గర పెట్టుకొని మంత్రం వేయటం ప్రారంభిస్తున్నట్టు నటిస్తూ, నోటిలోని భాస్వరాన్ని అతి జాగ్రత్తగా, అతిలాఘవంగా చేతిలోకి వదిలారు పరులు కంటబడకుండా. మేము నెగిటివ్‌గా ఆయన్ని పరిశీలిస్తున్నాం గనుక ఆయనచేసే తతంగం మాకు అవగాహనమైంది. ఆ తరువాత వెంటనే విభూతిని "ఎక్స్"

పెట్టెలో వేయడం, అతను దాన్ని క్రింద పడవెయ్యడం, కొద్ది సేపట్లో క్రింద పంచదారవడం అన్నీ క్రమంగా జరిగి పోయాయి. "అపచారం అపచారం" అన్నారు కొంతమంది భక్తులు. "ఏమిటి స్కీం ఇది" అని కొంతమంది ముక్కుమీద వేలేసుకొన్నారు.

తప్పున సాధూగారి గొడుగులాక్కొని అందులోని సస్పెన్సును అందరిముందూ విప్పేశాను. అంతే! అప్పటి వరకూ సాధూగారు, సాధూగాడు అయ్యాడు.

అప్పటివరకూ సాధూగారిక్కి బ్రహ్మరథం పట్టిన భక్తులంతా ఆయన బుర్ర రాంకీర్తన పాడించారు. ఆ తరువాత నగలన్నీ ఇంకోచోట దొరికాయి.

ఇందులో చెప్పుకోదగ్గ విశేషమేమంటే లక్ష్మిగా నిర్దోషులు దోషులౌతున్నారు. ఈ దొంగ సాధూగారి కథను చాలా వింతగా చెప్పుకొంటూ ఉంటారు ప్రజలు.

అంత అయ్యాక నాకు సిగరెట్ ఆఫర్ చేస్తూ "వురేయ్ ఇది! ఇప్పుడు వ్రాసుకోరా మంచికథ" అన్నాడు రాజు


చౌక ధరలకు నాణ్యమైన బట్టలు

రోజువారీ వాడుకకు – మల్లులు, కోరాలు, లాంగ్‌క్లాత్‌లు, తెలుపు, కాకి, బ్లూ డ్రిల్లులు కేస్మెంట్లు, షర్టింగులు, కోటింగులు చాపులు, చీరలు సరసమైన మిల్లు ధరలకు లభించును.

లక్ష్మీ జనరల్ స్టోర్స్

సెంటర్ రోడ్డు విజయవాడ–2.